తెలుగు డిజిటల్ దినపత్రిక
# సిరి
...People Voice | www.siridaily.com
శుక్రవారం, నవంబర్ 28, 2025 | సంపుటి-1 సంచిక-345 పేజీలు- 12
The Largest Readers Local Digital Daily

## గ్రామ పంచాయతీ ఎన్నికలు సజావుగా జరగాలి

- నామినేషన్ల ప్రక్రియలో తప్పులు, పొరపాట్లు లేకుండా చూడాలి
- నామినేషన్ల ఫారాలను స్పష్టంగా పరిశీలించాలి
- మెదక్ జిల్లా సాధారణ పరిశీలకులు భారతి లక్పతి నాయక్
- ఎన్నికల సమయంలో అభ్యర్థులు ఖర్చుల వివరాలు ఎప్పటికప్పుడు తీసుకోవాలి
- పోటీ చేసే అభ్యర్థులకు ప్రత్యేక బ్యాంకు ఖాత ఉండాలి
- నిబంధనలకు అనుగుణంగానే ఖర్చు పెట్టాలి
- వ్యయ పరిశీలకులు బలరాం

7





# ఇల్లీగల్.. గోల్డ్ దందా!

### ఉమ్మడి జిల్లాలో జోరుగా అక్రమ జీరో వ్యాపారం

- చెన్నై, బెంగుళూరు, కోయంబత్తూర్ నుంచి ఉమ్మడి జిల్లాకు రవాణా
- అందుబాటులో లేని టంచ్ మిషన్లు
- జీఎస్టీ ఎగ్గొడుతున్న గోల్డ్ వ్యాపారాలు
- ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి
- మామూళ్ళ మత్తులో సంబంధిత అధికారులు

3

మెరిసేదంతా బంగారమేనా..! వ్యాపారులు చెప్పేదంతా వాస్తవాలేనా..! బంగారం కొనుగోళ్లు, అమ్మకాల్లో బ్లాక్ దందా గురించి ఎంత మందికి తెలుసు..? బంగారం షాపుల లోగుట్టు ఎంతమందికి తెలుసు? వ్యవస్థలోని లోపాలను క్యాష్ చేసుకునేందుకు బంగారం దుకాణాల యజమానులు వేస్తున్న ఎత్తుగడలు గురించి ఎవరికీ అవగాహన ఉండదు. ఇదే అదనుగా వ్యాపారులు కేజీల కొద్ది దొంగ బంగారాన్ని ఎటువంటి లెక్కలు చూపకుండా విక్రయిస్తున్నారు. ఉమ్మడి జిల్లాలో పెద్ద ఎత్తున అక్రమ గోల్డ్ వ్యాపారం జోరుగా సాగుతోంది. తెల్ల కాగితాల పైన బిల్లులు వేస్తూ ప్రభుత్వానికి భారీగా పన్నులు ఎగ్గొడుతున్నారు. నిత్యం తనిఖీలు చేయాల్సిన తూనికలు కొలతల అధికారులు మామూళ్ల మత్తులో పడి అటువైపు కన్నెత్తి కూడా చూడకపోవడంతో అక్రమ వ్యాపారం జోరుగా సాగుతోంది.సంబంధిత అధికారులు మామూళ్ళ మత్తులో పడి చోద్యం చూస్తున్నారు.

- మెదక్ ప్రతినిధి, (సిరిన్యూస్)

## తెలంగాణ వచ్చాకే సిద్దిపేట అభివృద్ధి

- గోదావరి జలాలు వచ్చాయి.. జిల్లాకు రైలు వచ్చింది.. మెడికల్ కాలేజీ వచ్చింది
- నవంబర్ 29 చారిత్రాత్మక రోజు
- కేసీఆర్ దీక్ష ఫలితం, అమరుల త్యాగ ఫలితం తెలంగాణ రాష్ట్రం
- ప్రాణాలు ఫనంగా పెట్టి మరీ రాష్ట్రాన్ని సాధించారు
- మాజీ మంత్రి సిద్దిపేట, ఎమ్మెల్యే హరీశ్ రావు

5

సిద్దిపేట, సిరి న్యూస్: తెలంగాణ వచ్చింది కాబట్టే సిద్దిపేట జిల్లా అయింది.. సిద్దిపేట కు గోదావరి జలాలు వచ్చాయి.. సిద్దిపేటకు రైలు వచ్చింది, మెడికల్ కాలేజీ వచ్చిందని మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. సిద్దిపేట జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన దీక్షా దివాస్ సన్నాహక సమావేశంలో పాల్గొని ఆయన ప్రసంగించారు. దేశానికి అన్నం పెట్టే ధాన్యాగారంగా తెలంగాణ మారిందని, అనాడు కేసీఆర్ దీక్ష ప్రారంభించిన నాడు మనం కూడా సిద్దిపేటలో పాత బస్టాండ్ వద్ద దీక్షా శిబిరం ఏర్పాటు చేసుకున్నామన్నారు. మొత్తం 1531 రోజులు దీక్ష శిబిరం నడిచిందని, అక్కడ రానోళ్ళు లేరు. ప్రతి ఒక్క ఉద్యమ కారుడు వచ్చారు. కొన్ని వేల మంది దీక్షా శిబిరంలో పాల్గొన్నారు.



## మరింత సుందరంగా నర్సపూర్, ఎర్ర చెరువు

- పట్టణం లోని ఎర్ర చెరువు, నర్సాపూర్ చెరువులను పరిశీలించిన మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు

4

## పటాన్ చెరులో యథేచ్ఛగా చెరువు బఫర్ జోన్ కబ్జా

- ఇంకోర్ సంస్థ అక్రమ అరాచకాలు
- ఇరిగేషన్ శాఖ పట్టించుకోకపోవడం వల్లే ఇలాంటి అక్రమాలు
- చెరువు బఫర్ జోన్ ఆక్రమించిన విషయమై అధికారులకు వినతి పత్రం అందజేత

2

## ఆర్ఎంపీ దవాఖానలను తనిఖీలు చేసిన వైద్య బృందం

- నిజాలు తెలిసి నివ్వరపోయిన వైద్యులు
- బెడ్ల ఏర్పాటు సిరంజీలు, గ్లూకోస్ లు, మందులతో వైద్యం
- నిజాలను జిల్లా వైద్యాధికారికి నివేదిస్తాం

6

# నల్లోల్ల ఎల్లయ్య నామినేషన్ దాఖలు

హత్నూర, నవంబర్ 27,(సిరి న్యూస్) :

హత్నూర గ్రామ సర్పంచ్ పదవికి అభ్యర్థిగా నల్లోల్ల ఎల్లయ్య నేడు ఘనంగా నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు భారీగా హాజరై తమ మద్దతు వ్యక్తం చేశాయి. ఎల్లయ్యతో పాటు బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, స్థానిక కార్యకర్తలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఊరేగింపు రూపంలో తహసీల్దార్ కార్యాలయానికి చేరుకున్నారు. నామినేషన్ అనంతరం ఎల్లయ్య మాట్లాడుతూ గ్రామ అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తానని, గతంలో చేపట్టిన అభివృద్ధి పనులను మరింత వేగంగా కొనసాగించే బాధ్యత బిఆర్ఎస్ పై ఉందని తెలిపారు. ప్రజల ఆశీర్వాదంతో విజయం సాధిస్తానన్న నమ్మకాన్ని వ్యక్తం చేశారు.











# పటాన్ చెరులో యథేచ్ఛగా చెరువు బఫర్ జోన్ కబ్జా

- ఇంకోర్ సంస్థ అక్రమ అరాచకాలు
- ఇరిగేషన్ శాఖ పట్టించుకోకపోవడం వల్లే ఇలాంటి అక్రమాలు
- చెరువు బఫర్ జోన్ ఆక్రమించిన విషయమై అధికారులకు వినతి పత్రం అందజేత...
- సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, హైడ్రా కమిషనర్ రంగనాథ్, జీ ఎచ్ ఎం సి కమిషనర్ ఆర్ వీ కర్ణన్, జీ ఎచ్ ఎం సి ఇరిగేషన్ శాఖ ఈఈ మల్లేష్, జెఈ గులాం,

## స్థానిక తహసీల్దార్ రంగరావు లకు ఫిర్యాదు చేసిన కార్పొరేటర్

<

**పటాన్ చెరు నవంబర్ 27, (సిరి న్యూస్) :** పటాన్ చెరు డివిజన్ పరిధి లోని జాతీయ రహదారి పక్కన గల, పట్టణాని కే పెద్ద చెరువు అయినటు వంటి సాకీ చెరువు పక్కనే ఇంకోర్ సంస్థ వారు భారీ బహుళ అంతస్తుల భవనం ఇంకోర్ లేక్ సిటీ నీ నిర్మిస్తున్నారు. అయితే ఈ నిర్మాణంలో భాగంగా సాకి చెరువు బఫర్ జోన్ ను అక్రమంగా ఆక్రమించి అక్రమ కట్టడాలు చేపడుతున్నారని పటాన్ చెరు కార్పోరేటర్ మెట్టు కుమార్ యాదవ్ ఆరోపించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ మీడియా సమావేశం ఏర్పాటు చేసి, జీ ఎచ్ ఎం సి ఇరిగేషన్ శాఖ అధికారులు ఇలాంటి దురాక్రమాలను చూసి చూడనట్టుగా ఉండడం వల్లే ఇలాంటి సంస్థలు యదేచ్ఛగా అడ్డు అదుపు లేకుండా చెరువు బఫర్ జోన్ల ను కబ్జా చేస్తూ అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని మండిపడ్డారు. ప్రభుత్వ స్థలాలను అక్రమంగా కబ్జా చేసే కబ్జా కోర్ల పైన చర్యలు తీసుకునేంత వరకు తగ్గేది లేదని, ఈ విషయమై ఎంతవరకైనా వెళ్తామని తెలియజేశారు. ప్రెస్ మీట్ జరుగుతుండగానే కార్పొరేటర్ హైడ్రా ఇన్చార్జి బాలకృష్ణ కి ఫోన్ చేసి ఇంకోర్ సంస్థ చెరువు బఫర్ జోన్ ఆక్రమించిన విషయమై వివరించారు. దానికి స్పందిస్తూ బాలకృష్ణ పటాన్ చెరు కు వచ్చి ఆక్రమణకు గురైన ప్రాంతాన్ని పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. బఫర్ జోన్ ప్రాంతాన్ని పరిశీలించి, వాటి బౌండరీలు నిర్ణయించిన తర్వాతే నిర్మాణం చేపట్టాలని కార్పొరేటర్ డిమాండ్ చేశారు. ఇంత జరుగుతున్న నిమ్మకు నీరెత్తినట్టు ఇరిగేషన్ శాఖ వారు మొద్దు నిద్ర పోతున్నారని ఆరోపించారు. వారు ఎప్పటి కప్పుడు కట్టడాలను పరిశీలించి సరైన చర్యలు తీసుకొని ఉంటే ఇలాంటివి పునరావృతం కావని మండిపడ్డారు. సాకి చెరువు బఫర్ జోన్ ఆక్రమించిన విషయమై కార్పొరేటర్ సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ని, హైడ్రా కమిషనర్ రంగనాథ్ కి, జీ ఎచ్ ఎం సి కమిషనర్ ఆర్ వీ కర్ణన్ కి, జీ ఎచ్ ఎం సి ఇరిగేషన్ శాఖ ఈ ఈ మల్లేష్ కి, జె ఈ గులాం కి,స్థానిక తహసీల్దార్ రంగ రావు కి ఫిర్యాదు చేస్తూ వినతి పత్రం అంద జేశారు.





# ఇల్లీగల్.. గోల్డ్ దందా!

- చెన్నై, బెంగుళూరు, కోయంబత్తూర్ నుంచి ఉమ్మడి జిల్లాకు రవాణా
- అందుబాటులో లేని టంచ్ మిషన్లు
- జీఎస్టీ ఎగ్గొడుతున్న గోల్డ్ వ్యాపారాలు
- ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి
- మామూళ్ళ మత్తులో సంబంధిత అధికారులు

**ఉమ్మడి జిల్లాలో జోరుగా అక్రమ జీరో వ్యాపారం**

**మెరిసేదంతా బంగారమేనా..! వ్యాపారులు చెప్పేదంతా వాస్తవాలేనా..! బంగారం కొనుగోళ్లు, అమ్మకాల్లో బ్లాక్ దందా గురించి ఎంత మందికి తెలుసు..? బంగారం షాపుల లోగుట్టు ఎంతమందికి తెలుసు? వ్యవస్థలోని లోపాలను క్యాష్ చేసుకునేందుకు బంగారం దుకాణాల యజమానులు వేస్తున్న ఎత్తుగడలు గురించి ఎవరికీ అవగాహన ఉండదు. ఇదే అదనుగా వ్యాపారులు కేజీల కొద్ది దొంగ బంగారాన్ని ఎటువంటి లెక్కలు చూపకుండా విక్రయిస్తున్నారు. ఉమ్మడి జిల్లాలో పెద్ద ఎత్తున అక్రమ గోల్డ్ వ్యాపారం జోరుగా సాగుతోంది. తెల్ల కాగితాల పైన బిల్లులు వేస్తూ ప్రభుత్వానికి భారీగా పన్నులు ఎగ్గొడుతున్నారు. నిత్యం తనిఖీలు చేయాల్సిన తూనికలు కొలతల అధికారులు మామూళ్ల మత్తులో పడి అటువైపు కన్నెత్తి కూడా చూడకపోవడంతో అక్రమ వ్యాపారం జోరుగా సాగుతోంది.సంబంధిత అధికారులు మామూళ్ళ మత్తులో పడి చోద్యం చూస్తున్నారు.**

**మెదక్ ప్రతినిధి, నవంబర్27 (సిరిన్యూస్)** ఉమ్మడి మెదక్ జిల్లాలో అక్రమంగా బంగారం జీరో వ్యాపారం జోరుగా సాగుతోంది. కస్టమర్లకు తెల్ల కాగితాల పైన బిల్లు ఇస్తూ ప్రభుత్వానికి చెల్లించాల్సిన పన్నులను ఎగనామం పెడుతున్నారు. దీంతో ప్రభుత్వానికి రావలసిన కోట్లాది రూపాయల ఆదాయం రావడం లేదు. హైదరాబాద్, చెన్నై, కోయంబత్తూర్, సూరత్, తమిళనాడు తదితర ప్రాంతాలకు చెందిన కొందరు గోల్డ్ స్మగ్లర్లు ఉమ్మడి మెదక్ జిల్లాలోని కొంతమంది బడా వ్యాపారులతో చేతులు కలిపి గుట్టు చప్పుడు కాకుండా వ్యాపారాన్ని సాగిస్తున్నారు. అయితే ఈ వ్యవహారం అంతా సినిమా థియేటర్లలో టికెట్ల దందాలాగా సాగుతోంది. అక్రమార్కులకు మరింత బ్లాక్ మనీ పోగవుతుంది. బంగారం షాపుల్లో గుట్టుచప్పుడు కాకుండా కోట్లాది రూపాయల క్రయ విక్రయాలు జరుగుతాయని ఓ పేరొందిన బంగారం వ్యాపారి చెప్పడం గమనార్హం. మెదక్ పట్టణంలో పెద్ద బజార్ రోడ్డు బంగారం దుకాణాలకు పెట్టింది పేరు అది ఒక ప్రయివేటు సామ్రాజ్యం, ఇక్కడ బంగారం నగలు తయారు చేసే వారు, వాటిని విక్రయించే వారు, బంగారు వెండి వస్తువులను మెరుగు పెట్టేవారు, బంగారానికి సంబంధించిన దుకాణాలు అధికంగా ఉంటాయి. అక్కడ వ్యాపారులందరిది ఒకే మాట. ఎవరికీ అనుమానం రాకుండానే కోట్ల రూపాయల బంగారం చేతులు మారుతూ ఉంటుంది. హవాలా డబ్బు కూడా అక్కడి నుంచి ఏ ప్రాంతానికైనా చేరవేసే వ్యక్తులు ఉన్నారు. పట్టణంలో బంగారు నగలు విక్రయంలో లీగల్ గా 20 శాతమే వ్యాపారం జరుగుతుంది. అంటే మరో 80 శాతం బంగారు నగలను తెల్లకాగితాలపైనే విక్రయిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. మెదక్, సంగారెడ్డి, సిద్ధిపేట జిల్లా కేంద్రాలతో పాటు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ప్రధాన పట్టణాల్లో అక్రమ గోల్డ్ వ్యాపారం గుట్టు చప్పుడు కాకుండా సాగుతుందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

## దిగుమతి ఇలా..

ముంబై, తమిళనాడు, సూరత్ ,హైదరాబాద్ తదితర ప్రాంతాల నుండి కొందరు స్మగ్లర్లు బంగారం బిస్కెట్లను కడ్డీలను నడుముకు చుట్టుకొని రైళ్లలో తీసుకొస్తుంటారు. బంగారు నగలను మెదక్ పట్టణంలోని పెద్ద బజార్ తో పాటు ఇతర ప్రాంతాల్లో బంగారం కొనుగోలు చేసే వ్యక్తులకు అమ్మేసి వెళ్ళిపోతారు. అయితే వారు అమ్మిన బంగారం నగలకు సరిపడ నగదు హవాలా రూపంలో వారు ఏ ప్రాంతానికి చేర్చాలో చేర్చేస్తారు. అక్రమంగా వచ్చిన బంగారాన్ని కస్టమర్లకు అంటగడుతూ రూ. కోట్లలో సంపాదిస్తున్నారు..

## సమాచారం వస్తేనే తనిఖీలు..

పోలీసులకు ప్రయాణికులందరినీ తనిఖీ చేసే అవకాశం ఉండదు. ఏదైనా సమాచారం వస్తేనే తనిఖీలు నిర్వహిస్తారు. అయితే కొంతమంది ఇతర ప్రాంతాల నుంచి బంగారం తెస్తూ తనిఖీలు దొరికితే వారి వద్ద అకౌంట్ ఫర్ వోచర్ చూపించి తప్పించుకు పోతుంటారు. ఆ తర్వాత ఇక్కడ ఆ బంగారాన్ని అమ్మేస్తారు.తిరిగి వారి రాష్ట్రానికి వెళ్లి వారి బిల్లు బుక్కులో అమ్ముడు పోకుండా వెనక్కి తీసుకు వచ్చినట్లు చూపిస్తారు. ఇలా బిల్లుల్లో అంకెల గారడి చేస్తూ అధికా దులను సైతం బురిడీకొట్టిస్తున్నారు. అక్రమ గోల్డ్ దందా జోరుగా సాగుతుండడంతో బంగారం వ్యాపారుల నుంచి పోలీసులకు, తూనికల కొలతల శాఖ అధికా దరులకు పెద్ద ఎత్తున మామూళ్లు ఇస్తారనే విమర్శలూ ఉన్నాయి.

## మీ బంగారం నాణ్యత మీకు తెలుసా..?

కాయకష్టం చేసే నిరుపేదల నుంచి ధనవంతుల వరకు నాలుగు పైసలు మిగిలితే కొంత బంగారం కొనుగోలు చేయాలనుకుంటారు. అయితే అందులో నాణ్యత ఎంత? అందులో కలిసిన రాగి ఇతర మిశ్రమం ఎంత? ఈ తేడాలు చాలా మందికి తెలియదు. పసిడి నాణ్యతను నిర్ధారించే టంచ్ మిషన్ దుకాణాల్లో చాలా అరుదుగా కనిపిస్తుంటాయి. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా రియల్ ఎస్టేట్ వ్యాపారం లాగే గోల్డ్ వ్యాపారం జోరుగా సాగుతోంది. వెయ్యి మిల్లీగ్రాములకు ఒక గ్రాము, పది గ్రాములకు ఒక తులం బంగారమనే సాధారణ పరిజ్ఞానంతోనే దందా సాగుతోంది. ఇదే వర్తకులకు కలిసొస్తుంది. వ్యాపారి ఓ ఆభరణాన్ని విక్రయించే టప్పుడు 24 క్యారెట్ల బంగారంతో లెక్క వేస్తాడు. ఒకవేళ ఆదే ఆభరణాన్ని ఆయనకే తిరిగి కొనుగోలు చేస్తే తరుగు పేట ధర తగ్గించి తీసుకుంటాడు. తరుగుదల ఎలా చేస్తారు..? చేయాలనే కిటుకును అసలు బయట పెట్టరు. చాలా మందికి ఇది తెలియదు.

## టంచ్ మిషన్ అంటే...

బ్యూరో ఆఫ్ ఇండియా స్టాండర్డ్ (బిఎస్ఐ) ప్రకారం బంగారు ఆభరణాలు క్రయవిక్రయాలు టంచ్ మిషన్ తో నిర్ధారణ చేయడం శాస్త్రీయమైన విధానం. మిషన్ ధర రూ.25 లక్షల పైమాటే. ఇందులో ఏ ఆభరణాన్ని వేసినా అందులో బంగారం, రాగి, వెండి ఎన్ని క్యారెట్లు ఉంటుందో ఇట్టే తెలియజేస్తుంది. రూ.15 లక్షల వరకు పలికే రెండో రకం టంచ్ మిషన్ లో ఆభరణాన్ని కరిగించి వేస్తే నాణ్యత నిర్ధారణ చేస్తుంది. మెడలో వేసుకునే గొలుసు, గాజులు చేయించాలంటే తప్ప కుండా మిశ్రమాన్ని వినియోగించాల్సి ఉంటుంది. ఇందులో 22 క్యారెట్ల బంగారం అయితే 7 శాతం మిశ్రమంతో చేస్తారు. ఒక శాతం అటూ ఇటూ మినహా 7 92 శాతం బంగారం ఉంటుంది. 20 క్యారెట్ల బంగారంతో చేయిస్తే 14 శాతం మిశ్రమం, 18 క్యారెట్ల బంగారమైతే 24 శాతం మిశ్రమం, చివరన 16 క్యారెట్ల బంగారం అయితే 34 శాతం మిశ్రమంతో చేస్తారనేది అత్యంత విశ్వసనీయ సమాచారం. బంగారం వ్యాపారులు అసోసియేషన్ గా ఆయా శాఖల అధికారు లకు మామూలు పెద్ద ఎత్తున ముట్ట చెప్తారనే విమర్శలున్నాయి. దీంతో ఈ వ్యాపారం వైపు వారు కన్నెత్తి చూడరు. కస్టమర్లకు మాయమాటలు చెప్పి నాణ్యత లేని బంగారాన్ని అంటగడుతున్నారు అని విమర్శలు పెద్ద ఎత్తున ఉన్నాయి. బంగారం దుకాణాలుపై నిఘా పెడితే వారు చేసే అక్రమాలు కోకొల్లలుగా బయటపడుతాయి.





# మరింత సుందరంగా నర్సపూర్, ఎర్ర చెరువు

- చెరువుల్లో స్వచమైన శుద్ధమైన నీరు
- మురికి నీళ్లు లేని చెరువులుగా ఎర్ర చెరువు, నర్సపూర్ చెరువు
- రూ. 6 కోట్ల 34 లక్షలతో నర్సపూర్, ఎర్ర చెరువుల సుందరీకరణ
- వెంటనే పనులు ప్రారంభించాలని అధికారులకు ఆదేశం
- పట్టణం లోని ఎర్ర చెరువు, నర్సాపూర్ చెరువులను పరిశీలించిన మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు

**సిద్దిపేట, సిరి న్యూస్ :** సిద్దిపేట పట్టణం లోని ఎర్ర చెరువు, నర్సాపూర్ చెరువుల అభివృద్ధి కోసం సిద్దిపేట మున్సిపల్ కమిషనర్ , సంబంధిత అధికారులతో కలసి ఎర్ర చెరువు, నర్సపూర్ మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు గారు చెరువులను పరిశీలించారు.. ఈ రెండు చెరువుల అభివృద్ధి, సుందరీకరణ కోసం నర్సపూర్ చెరువు కు ₹3.20 కోట్లు, ఎర్ర చెరువు కు ₹3.14 చొప్పున ₹6.34 కోట్లు లతో అభివృద్ధి చేస్తున్నట్లు చెప్పారు.. చెరువుల్లోకి మురికి నీరుకు స్వస్తి పలికెందుకు స్వచ్ఛ మైన నీళ్ల తో కళకళ లాడే చెరువులు అభివృద్ధి చేసుకుందామని చెప్పారు. ఎర్ర చెరువు లోకి మురికి నీరు చేరకుండా చెరువు పక్క నుండి తూములోకి మురికి నీరు వెళ్లే విధంగా డ్రెనేజ్ నిర్మాణం చేపట్టాలని అందుకు ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేయాలని చెప్పారు.. మురికి నీరు చేరడం, గుర్రపు డెక్కలు మొలవడం కారణంగా దోమలు రావడం, మహిళలు బతుకమ్మ పండగ కు వెళ్ళినప్పుడు ఇబ్బందులు ఎదురకొంటున్నారని చెప్పారు.. అదేవిదంగా నర్సపూర్ చెరువులో పూర్తి గా మురికి నీరు ఉండటం వలన అ ప్రాంతం అంతకుడా ఇబ్బందులు పడుతున్నారని, అందుకు ఎస్ టి పి ప్రాంతం నుండి చెరువు కిందకు మురికి నీటి డ్రైనేజీ నిర్మించాలాని చెప్పారు.. అదేవిదంగా తీవ్ర వర్షాలతో వరద ప్రాంతాల నుండి వరద నీరు చెరువులో చేరి కలుషతంగా మారుతుందని అ వరద నీరు కూడా డ్రెనేజ్ ద్వారా వెళ్లే విధంగా చూడాలన్నారు. చెరువుల సుందరీకరణ తో అభివృద్ధి చేయాలని, చెరువుల్లో స్వచ మైన నీరు ఉండే విధంగా చూడాలన్నారు.. వచ్చే కొద్దీ రోజుల్లోనే ఎర్ర చెరువు నర్సపూర్ చెరువుల్లో మురికి నీటికి స్వస్తి పలికి స్వచ్ఛ మైన నీరు ఉండే విధంగా పరిసరాలు మరింత శుభ్రంగా, ఆరోగ్యవంతంగా మారేందుకు అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేయాలని సూచించారు..










- గోదావరి జలాలు వచ్చాయి.. జిల్లాకు రైలు వచ్చింది.. మెడికల్ కాలేజీ వచ్చింది
- నవంబర్ 29 చారిత్రాత్మక రోజు
- కేసీఆర్ దీక్ష ఫలితం, అమరుల త్యాగ ఫలితం తెలంగాణ రాష్ట్రం
- ప్రాణాలు ఫణంగా పెట్టి మరీ రాష్ట్రాన్ని సాధించారు
- మాజీ మంత్రి సిద్దిపేట, ఎమ్మెల్యే హరీశ్ రావు

# తెలంగాణ వచ్చాకే సిద్దిపేట అభివృద్ధి

సిద్దిపేట, సిరి న్యూస్ : తెలంగాణ వచ్చింది కాబట్టే సిద్దిపేట జిల్లా అయింది.. సిద్దిపేట కు గోదావరి జలాలు వచ్చాయి.. సిద్దిపేటకు రైలు వచ్చింది, మెడికల్ కాలేజీ వచ్చిందని మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. సిద్దిపేట జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన దీక్షా దివాస్ సన్నాహక సమావేశంలో పాల్గొని ఆయన ప్రసంగించారు. దేశానికి అన్నంపెట్టే ధాన్యాగారం గా తెలంగాణ మారిందని, అనాడు కేసీఆర్ దీక్ష ప్రారంభించిన నాడు మనం కూడా సిద్దిపేటలో పాత బస్టాండ్ వద్ద దీక్షా శిబిరం ఏర్పాటు చేసుకున్నామన్నారు. మొత్తం 1531 రోజులు దీక్ష శిబిరం నడిచిందని, అక్కడ రానోళ్ళు లేరు. ప్రతి ఒక్క ఉద్యమ కారుడు వచ్చారు. కొన్ని వేల మంది దీక్షా శిబిరంలో పాల్గొన్నారు. అ శిభిరానికి గుర్తు గా.. చిహ్నం గా ఒక పైలాన్ ఏర్పాటు చేసుకున్నాం. మోడల్ బస్టాండ్ నిర్మాణం తో దాన్ని తీసేసాం అన్నారు. మళ్ళీ పెడదాం అనుకుంటే ఆర్టీసీ వారు అనుమతి ఇవ్వడం లేదన్నారు. నాలుగేండ్ల పాటు సిద్దిపేటలో దీక్షా శిబిరం నడిపించుకున్నామని, ఆ ఉద్యమ జ్ఞాపకాల కోసం క్యాంపు ఆఫీస్ ముందు అ పైలాన్ ఏర్పాటు చేసుకోబోతున్నామన్నారు. నవంబర్ 29 2009 చరిత్ర మలుపు తిప్పిన రోజు.. చారిత్రాత్మక రోజు..అని నవంబర్ 29 కేసీఆర్ దీక్ష ఫలితం, అమరుల త్యాగ ఫలితం తెలంగాణ రాష్ట్రం అన్నారు. నవంబర్ 29 లేకపోతే డిసెంబర్ 9 లేదు.. డిసెంబర్ 9 లేకపోతే జూన్ 2 లేదన్నారు. జూన్ 2 లేకపోతే తెలంగాణ ఎక్కడిది రేవంత్ రెడ్డికి సీఎం పదవి ఎక్కడిది అన్నారు. మీరందరూ ఏకాభిప్రయంతో మన సిద్దిపేట రూరల్ పోలీస్ స్టేషన్ దగ్గర అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసుకొని దీక్షా దివస్ ను ప్రారంభించుకుందామ న్నారు. అక్కడి నుండి కోటిలింగాల వద్ద తెలంగాణ తల్లి విగ్రగానికి వందనం సమర్పిద్దాం.. ముస్తాబాద్ చౌరస్తాలో జయశంకర్ సార్ విగ్రహనికి పూల మాల వేసి పాత బస్టాండ్ మీదుగా క్యాంప్ ఆఫీస్ వద్ద పైలాన్ శంకుస్తాపన చేసుకుందామన్నారు. పార్టీ కార్యాలయంలో ఉద్యమ ఫోటో గ్యాలరీ పెట్టుకుందామని, మీ దగ్గర ఇంకా అరుదైన ఫొటోలు ఉంటే క్యాంపు ఆఫీస్ లో అందించండన్నారు. ఆరోజు అమరుల కుటుంబాలను కూడా సన్మానం చేసుకుందాం. ఆ కుటుంబాలను గౌరవించుకుందాం. మీ మీ మండలాల్లో ఎవరైనా ఉంటే ఎల్లుండి తీసుకొని రండి. మంచిగా వారిని గౌరవించుకుందామన్నారు. ఎంత వీలైతే అంత మందిని రమ్మని చెప్పండి. పార్టీ శ్రేణులు, అభిమానులు, ఉద్యమ కారులను తీసుకొని రండి అని, రాష్ట్ర వ్యాప్తంగా ఒక ప్రతిపాదన పెడుతున్న.. నవంబర్ 29 న పొద్దునే

ఉద్యమంలో నేను అని మీ ఉద్యమ జ్ఞాపకాలను ట్విట్టర్ లో గానీ సోషల్ మీడియాలో గానీ, ఇన్స్టా గ్రాం లో కానీ మీ సోషల్ మీడియా అకౌంట్ లలో డిసెంబర్ 9 వరకు రోజు ఒకటి పోస్ట్ చేయండన్నారు. కేసీఆర్ రాష్ట్రాన్ని సాధించి పది ఏండ్లు పాలించి రాష్ట్రాన్ని అభివృద్ధి చేసిండని, ప్రాణాన్ని పణంగా పెట్టి రాష్ట్రాన్ని సాధించిన నాయకుడు కెసిఆర్ గారు. అలాంటి నాయకుడు తెలంగాణను మోసం చేస్తాడా ? అన్నారు. కొన్ని దశాబ్దాల కలను, కోట్ల మంది కలను నిజం చేసిండు కేసీఆర్ అని, అబద్ధాలు చెప్పి మాయమాటలు చెప్పి రేవంత్ గద్దెనెక్కిండన్నారు. రేవంత్ రెడ్డికి ఎంతసేపు ఓట్ల రాజకీయం తప్ప రాష్ట్రం మీద ప్రజల మీద శ్రద్ధ లేదు. 42 శాతం రిజర్వేషన్లు అని బీసీలను మోసం చేశారు. రాష్ట్రాన్ని సాధించిన కెసిఆర్ గారికి ఈ కాంగ్రెస్ నాయకులకు పోలిక లేదన్నారు. కాళేశ్వరం కూలిందని ప్రచారం చేస్తారు మరి మలన్న సాగర్ లో కొండపోచమ్మలో నీళ్ళెక్కడివి అని, ఎక్కడ కాలువలు తవ్వి నీళ్ళు ఇస్తే కేసీఆర్ గారికి పేరు వస్తుందని ఆ పని ఆపేశారు. అలాంటి రాజకీయాల కోసం చూసే కాంగ్రెస్ నాయకులకు మనకు పొంతన లేదు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి గారు, ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్ , ఎమ్మెల్సీ యాదవ రెడ్డి గారు, మాజీ ఎమ్మెల్సీ ఫారూఖ్ హుస్సేన్, మాజీ కార్పొరేషన్ చైర్మన్ వంటారు ప్రతాప్ రెడ్డి గారు మరియు బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# స్థానిక సంస్థల్లో ఎగిరేది గులాబీ జెండానే

నర్సాపూర్ నవంబర్ 27 (సిరి న్యూస్) : నర్సాపూర్ నియోజకవర్గానికి చెందిన పలువురు కీలక కాంగ్రెస్ నాయకులు అంజనేయులు (మాజీ ZPTC), శరత్ చంద్ర, మల్లేశం, నర్సింహారెడ్డి, అరవింద్ బాబు ఇతర స్థానిక నాయకులు,కార్యకర్తలు ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో గురువారం హరీష్ రావు సమక్షంలో బీ ఆర్ ఎస్ పార్టీలో చేరారు వారికి గులాబీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలం అయిందని ప్రజల దగ్గరకు వెళ్ళిలేని పరిస్థితి, పార్టీలో వర్గ పోరు. సరైన ఆదరణ లేకపోవడంతో, టిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నామని అన్నారు.. సునీత రెడ్డి మాట్లాడుతూ అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీకి, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెప్పాలి. కాంగ్రెస్ మోసాలను ఎక్కడికక్కడ ప్రజలకు వివరించాలి ఉమ్మడి మెదక్ జిల్లా స్థానిక ఎన్నికల్లో మళ్ళీ ఎగిరేది గులాబీ జెండానే అని కేసీఆర్ నాయకత్వాన్ని బలపరుస్తూ అందరూ కలిసికట్టుగా పనిచేసి బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని అన్నారు



# ఆర్ఎంపీ దవాఖానలను తనిఖీలు చేసిన వైద్య బృందం

- నిజాలు తెలిసి నివ్వరపోయిన వైద్యులు
- బెడ్ల ఏర్పాటు... సిరంజీలు, గ్లూకోస్ లు, మందులతో వైద్యం
- నిజాలను జిల్లా వైద్యాధికారికి నివేదిస్తాం

మనోహరాబాద్, నవంబర్ 27. సిరి న్యూస్) : మనోహరాబాద్ మండలంలో నిర్వహిస్తున్న ఆర్ఎంపి దావకానలను గత ఐదు రోజుల క్రితం ప్రభుత్వ వైద్యాధికారులు తనిఖీలు నిర్వహించారు. ఆర్ఎంపీలు కేవలం తాత్కాలికంగా ప్రథమ చికిత్సలు చేసి రోగులను ప్రభుత్వ ఆసుపత్రుల్లోకి పంపించాల్సి ఉంటుంది. కానీ వారు ఏర్పాటు చేసుకున్న దావకానాలలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా బెడ్లు, సి రంజీలు, గ్లూకోసులు, మందులు ఏర్పాటు చేసుకొని వైద్యం చేస్తున్నట్లు ప్రభుత్వ వైద్యులు గుర్తించి నివ్వరే పోయారు. మనోహరాబాద్ మండలం జిల్లాలోనే అతిపెద్ద పారిశ్రామిక ప్రాంతం కావడంతో వివిధ రాష్ట్రాల నుండి పరిశ్రమలలో పనులు చేయడానికి వచ్చిన కార్మికులతో పాటు వారి కుటుంబ సభ్యులు దాదాపు 50 వేలకు పైగా కార్మికులు ఇక్కడ నివాసము ఉంటున్నారు. కార్మికుల అమాయకత్వాన్ని ఆసరా చేసుకుని అవసరం లేకపోయినా ఆర్ఎంపీ డాక్టర్లు ఒక్కొక్కరికి రెండేసి సూదులు ఇస్తూ అవసరమైతే గ్లూకోస్లు పెడుతూ వేలాది రూపాయలు గుంజుతూ రోగుల రక్తాన్ని పీలుస్తున్నారు. ఇదిలా ఉండగా మెడికల్ రిప్రజెంటిటీలు నమూనాలకు ఇచ్చిన మందులను అధిక ధరలకు ఇస్తూ డబ్బులు వసూలు చేసుకుంటున్నారు. జ్వరముగాని, ఇతర ఆరోగ్య సమస్యలు వస్తే ఈ డాక్టర్ల దగ్గరికి వెళ్ళగా వారికి భయాందోళనలు కలిగిస్తూ ఇంజక్షన్లు ఇవ్వాలి, గ్లూకోసులు పెట్టాలి అంటూ అతిగా డబ్బులు వస్తువులు చేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. కొంతమంది డాక్టర్లు ఇతర రాష్ట్రాల వారిని టార్గెట్ చేస్తూ తమ వద్ద మహిళా డాక్టర్ ఉందని చెబుతూనే గర్భస్రావ మందులను ఇస్తూ డబ్బులు వసూలు చేస్తున్నారు. ఈ విషయమై జిల్లా వైద్యాధికారుల దృష్టికి వెళ్ళింది. ఇది గమనించిన జిల్లా వైద్యాధికారి స్పందించి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్లను తనిఖీలు చేపట్టాలని ఆదేశించినట్లు తెలిసింది. ఆయన ఆదేశాల మేరకు ఆరోగ్య కేంద్రం డాక్టర్ జోష్ణ, సమత, సూపరిండెంట్ బాలనర్సయ్య, ఏఎన్ఎం లు, వైద్య బృందం గత ఐదు రోజుల క్రితం మండలంలో ఉన్న దాదాపు 28 ఆర్ఎంపీల దావకానులను తనిఖీలు నిర్వహించినట్లు తెలిసింది. ఈ తనిఖీలలో ప్రభుత్వానికి విరుద్ధంగా దావకానాలను నిర్వహిస్తున్నట్లు వైద్యులు గుర్తించారు.

**ఆర్ఎంపి దావకానల నిర్వహణలపై జిల్లా వైద్యాధికారికి నివేదికలు ఇస్తాం... పి హెచ్ సి డాక్టర్ జోష్ణ**

**జిల్లా వైద్యాధికారి ఆదేశాల మేరకు మండలంలో ఉన్న ఆర్ఎంపి దావకానలను తనిఖీలు చేశాం. వారు చేస్తున్న వైద్యాన్ని పరిశీలించాం. ఈ నివేదికలను జిల్లా వైద్యాధికారికి పంపిస్తాం. దావఖానాలలో ఏర్పాటు చేసుకున్న సౌకర్యాలను కూడా నివేదిస్తామని డాక్టర్ జోష్ణ తెలిపారు.**



# సమన్వయంతో పనిచేస్తే విజయం తథ్యం

**▪ మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్**

**మెదక్ ప్రతినిధి:నవంబర్ 27(సిరి న్యూస్)** :కాంగ్రెస్ సైనికులంతా సమన్వయంతో పని చేస్తేనే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల విజయం తథ్యమనిమెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ దీమా వ్యక్తం చేశారు. గ్రామపంచాయతీ ఎన్నికలు వచ్చే నెల 11, 14, 17 తేదీలలో జరగనున్న నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయ లక్ష్యంతో గురువారం మెదక్ పట్టణంలోని మాయ గార్డెన్స్ మెదక్ నియోజకవర్గం లోని వివిధ మండలం లకు సంబంధించిన విస్తృత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అనుబంధ సంఘాల ప్రతినిధులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి ప్రజల సంక్షేమం ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు ప్రజలకు అందేలా చేయడం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. గ్రామపంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలిస్తే అభివృద్ధి మరింత వేగవంతమవుతుందన్నారు నాయకులు కార్యకర్తలు ప్రతి ఇంటికి వెళ్లి కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరును వివరించాలని సూచించారు.అభ్యర్థుల విజయమే గ్రామాల అభివృద్ధికి బలమైన పునాది అవుతుందన్నారు. ప్రజల నమ్మకాన్ని గెలుచుకునేలా ప్రతి గ్రామంలో సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ ను సన్మానించారు. ఈ కార్యక్రమం లో మాజీ మున్సిపల్ చైర్మన్ తొడుపునూరి చంద్రపాల్, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి లతో పాటు ఆయా మండలాల పార్టీ అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్, పార్టీ అనుబంద సంఘాల అధ్యక్షులు, కాంగ్రెస్ కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.



# గ్రామ పంచాయతీ ఎన్నికలు సజావుగా జరగాలి



**▪ మెదక్ జిల్లా సాధారణ పరిశీలకులు భారతి లక్పతి నాయక్**





**మెదక్ నవంబర్ 27(సిరిన్యూస్)** :గ్రామ పంచాయతీ ఎన్నికలు సజావుగా జరిగేలా ప్రత్యేక శ్రద్ధతో పని చేయాలని మెదక్ జిల్లా సాధారణ పరిశీలకులు భారతి లక్పతి నాయక్ అధికారులకు సూచించారు. గురువారం హవేలీ ఘన్పూర్ మండలం లో ఎన్నికల సాధారణ పరిశీలకులు భారతి లక్పతి నాయక్, వ్యయ పరిశీలకులు, బలరాం,జిల్లాఅదనపు కలెక్టర్ నగేష్, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, అడిషనల్ ఎస్పీ మహేందర్ కలిసి నామినేషన్ల కు సంబంధించిన కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులను ఉద్దేశించి సాధారణ పరిశీలకులు భారతి లక్పతి నాయక్ మాట్లాడుతూ.గ్రామ ప్రంచాయతీల ఎన్నికలు సజావుగా నిర్వహించే క్రమంలో నామినేషన్ల ప్రక్రియలో ఎలాంటి తప్పులు, పొరపాట్లు లేకుండా చూడాలన్నారు.నామినేషన్లు దాఖలు చేసే క్రమంలో కావలసిన ధృవ పత్రాలను సమర్పించడం లాంటి విషయాలను అభ్యర్థులకు తెలియజేయాలని ఆమె సూచించారు. నామినేషన్ల ఫారాలను స్పష్టంగా చూసి వాటిల్లో ఏవైనా తప్పులు వుంటే సరిచేసుకునే విధంగా సహకరించాలని తెలిపారు. వ్యయ పరిశీలకులు బలరాం మాట్లాడుతూ ఎన్నికల సమయంలో అభ్యర్థులు ఖర్చుల వివరాలు ఎప్పటికప్పుడు తీసుకోవాలన్నారు.అభ్యర్థులు వ్యయం వివరాలు సమర్పించని ఎడల గెలుపు రద్దు అవుతుందనే విషయాన్ని కూడా అభ్యర్థులకు స్పష్టంగా తెలియ చేయాలని ఆయన తెలిపారు. గ్రామపంచాయతీలో పోటీ చేసే అభ్యర్థలకు వ్యయాలకు సంబంధించి ప్రత్యేక బ్యాంకు ఖాత ఉండాలని ఆయన సూచించారు. సర్పంచ్, వార్డు మెంబర్లు నిబంధనలకు అనుగుణంగానే ఖర్చు పెట్టాలనే విషయము అభ్యర్థులకు స్పష్టంగా తెలియ చేయాలని ఆయన అధికారులకు సూచించారు.నామినేషన్ల కేంద్రాల పరిశీలనలో తహసిల్దార్ సింధు రేణుక, ఎంపిడిఓ రిటర్నింగ్, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎంపీ రఘునందన్ రావు



సదాశివపేట.నవంబర్ 27. (సిరి న్యూస్) : సదాశివపేట పట్టణంలో వివిధ వార్డులలో ఎంపీ లాడ్స్ నిధులతో రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించిన మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని ఏ సమస్య అయినా పగలు రాత్రి చూడకుండా నా వద్దకు వస్తే పరిష్కారం చూపిస్తాను అని అన్నారు. 11వ వార్డులో రోడ్డు నిర్మాణం కొరకు 10 లక్షల రూపాయల ఎంపీ లాడ్స్ నిధులతో నిర్మాణాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శివాజీ,భారతీ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు రాజేశ్వర్ దేశ్పాండే, సంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి ఓదెల మాణిక్ రావు మాజీ పట్టణ అధ్యక్షులు శ్రీనివాస్ సీనియర్ నాయకులు తోట చంద్రశేఖర్, పట్టణ ప్రధాన కార్యదర్శులు ఊషన్న గారి శ్రీశైలం,కావలి అనిత పట్టణ ఉపాధ్యక్షులు కుర్చుని సతీష్ సంగమేశ్వర్ సాంబశివ నవీన్ కుమార్. విజయకుమార్ యాదవ్ కార్యకర్తలు పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

## పెద్దమఠంను సందర్శించిన ఎంపీ రఘునందన్ రావు



సదాశివపేట.నవంబర్ 27. (సిరి న్యూస్) : సదాశివపేటలో పలు అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపన కార్యక్రమంలో భాగంగా గురువారం నాడు సదాశివపేట పెద్దమఠంను సందర్శించి జగద్గురువుల గదిగను దర్శించారు. చాలా పురాతనమైనటువంటి మఠం యొక్క నిర్మాణం శిథిలావ్యవస్థకు చేరడంతో మఠం నిర్వాహకులు ఎంపీ రఘునందన్ రావ్ ను అభ్యర్థించడం జరిగింది. దానికి సంబంధించినటువంటి మరమ్మత్తుల గురించి తమనుండి సహాయం కావాలని అడగడంతో ఎంపీ తప్పకుండా చేస్తానని భరోసా ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వారిని మఠం పక్షాన ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మఠం లింగానంద స్వామి, దేశ్పాండే , ఓదెల మాణిక్ రావు, పిల్లోడి విశ్వనాథ్, తోట చంద్రశేఖర్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌లో చేరికలు



వెల్దుర్తి నవంబర్ 27, (సిరి న్యూస్) : నర్సాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి సమక్షంలో వెల్దుర్తి మండలం దామరంచ గ్రామం నుండి వివిధ పార్టీలకు చెందిన నాయకులు కాంగ్రెస్ పార్టీ లో చేరారు. రాబోవు స్థానిక ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని కాంగ్రెస్ పార్టీతోనే మండల అభివృద్ధి చెందుతుంది అని భావించి పార్టీ లో చేరాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు హనుమన్న గారి నరేందర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ సుధాకర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మహేష్ రెడ్డి . సీనియర్ కాంగ్రెస్ నాయకులు. పోతిరెడ్డి, నర్సింహారెడ్డి, మల్లేష్ కుకునూర్ . శ్రీనివాస్ స్వామి . మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఇంచార్జి ఆవుల రాజిరెడ్డి మాట్లాడుతూ..రాబోవు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుంచి ఎవరికి అవకాశం ఇచ్చినా...సర్పంచిగా వార్డు సభ్యులుగా. ఎంపిటీసీ గా జడ్పీటీసీ గా ఎవరు పోటీ చేసినా గెలుపే లక్ష్యంగా అందరూ కలిసి కట్టుగా పని చేయాలని తెలియచేయడం జరిగింది.

## నేటి నుండి ఐదు గంటలపాటు కరెంటు సరఫరా బంద్

- ట్రాన్స్ కో ఏఈ రాజ్ కుమార్

మనోహరాబాద్, నవంబర్ 27. సిరి న్యూస్):<విద్యుత్ సరఫరా చేసే లైన్లు, టవర్ల నిర్మాణ పనుల నిమిత్తం నేటి నుండి 15 రోజుల పాటు రోజుకు 5 గంటల విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు ట్రాన్స్కో ఏ ఈ రాజకుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. కొండాపూర్ పారిశ్రామిక వాడలో 33/11 కే వి విద్యుత్ సబ్ స్టేషన్ కి సరఫరా చేసే లైన్స్ నిమిత్తం మరియు 33 కే వి టవర్ల నిర్మాణ నిమిత్తం నేటి నుండి 15 రోజుల పాటు రోజు 5 గంటల పాటు 11 కే వి ములుగు ఫీడర్, 11 కే వి సేఫ్ కూల్ ఫీడర్ 11 కే వి శ్రేయన్స్ ఫీడర్ పరిధిలో విద్యుత్తు సరఫరా నిలుపు చేయడం జరుగుతోందని ఆయన తెలిపారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

## నూతన మార్కెట్ కమిటీ డైరెక్టర్లకు సత్కారం



చేగుంట నవంబర్ 27,సిరి న్యూస్) : చేగుంట కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వద్ద నవీన్ కుమార్ నూతనంగా నియామకమైన మెహమ్మద్ ముజామిల్, కాషాబోయిన శ్రీనివాస్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లను శాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూనూతనంగా నియమించబడిన డైరెక్టర్లు మార్కెట్ వ్యవస్థలో పారదర్శకత, రైతుల శ్రేయస్సు, కొనుగోలు ప్రక్రియ సరళీకరణ, రైతు బంధు-రైతు సాధికారత పథకాల అమలు వంటి అంశాలలో ప్రత్యేక దృష్టి సారించాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు. రైతులకు అందే సేవలను మరింత విస్తరించేందుకు డైరెక్టర్లు చురుకైన పాత్ర పోషిస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమం లో మండల అధ్యక్షులు వద్ద నవీన్ కుమార్, జనరల్ సెక్రటరీ కోండి శ్రీనివాస్, కాషాబోయిన మహేష్, మండల్ యూత్ అధ్యక్షులు మోహన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలకు అంతా సిద్ధం



మనోహరాబాద్, నవంబర్ 27. సిరి న్యూస్): స్థానిక సంస్థల ఎన్నికలకు అంతా సిద్ధం చేశామని ఎంపీడీవో రవీందర్ తెలిపారు. గురువారం తన కార్యాలయంలో వివరాలు ఇలా వెల్లడించారు. ఈ నెల 30 నుండి డిసెంబర్ 2 వరకు నామినేషన్లు స్వీకరిస్తామన్నారు. నామినేషన్ వేసే అభ్యర్థులు కొత్తగా బ్యాంక్ అకౌంట్ ను తెరుచుకోవాలి సూచించారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా నామినేషన్లకు ఐదు కౌంటర్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. నామినేషన్ల అనంతరం అభ్యంతరాలు, స్క్రూటినీ వంటివి ఉంటాయని తెలిపారు. నామినేషన్లకు సంబంధించి దరఖాస్తు ఫారం, ఫీజుల వివరాలు, సమర్పించాల్సిన సర్టిఫికెట్లు లాంటి వివరాలు గ్రామ కార్యదర్శుల ద్వారా తెలుసుకొని అభ్యర్థులు పూర్తి వివరాలతో నామినేషన్లను సమర్పించాలని ఆయన సూచించారు. నామినేషన్ల ఫీజు వివరాల ప్రకారం సర్పంచ్ అభ్యర్థులు ఎస్సీ, ఎస్టీ ,బీసీ అభ్యర్థులు రూ.1000,ఇతరులు రూ. 2000, వార్డ్ సభ్యులకు ఎస్సీ, ఎస్టీ, బీసీ లకు రూ. 250, ఇతరులు రూ. 500 చెల్లించాల్సి ఉంటుందన్నారు. నామినేషన్లను సజావుగా జరిగే విధంగా రైతు వేదికలో ఐదు కౌంటర్లను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. గ్రామాల వారిగా ఆయా కౌంటర్లలో అభ్యర్థులు నామినేషన్లను వేయాలని ఆయన సూచించారు. ఒకటో కౌంటర్లో మనోహరాబాద్, పాలాట, పోతారం గ్రామాలు రెండో కౌంటర్లో లింగారెడ్డిపేట్, రామాయపల్లి, పరికిబండ, గౌతోజిగూడ గ్రామాలు మూడవ కౌంటర్లో రంగాయపల్లి, వెంకటాపూర్ అగ్రహారం, చెట్ల గౌరారం, కోనాయిపల్లి పిటి గ్రామాలు నాలుగవ కౌంటర్లో కూచారం, జీడిపల్లి, ముప్పిరెడ్డిపల్లి గ్రామాలు ఐదవ కౌంటర్లో దండుపల్లి, కాళ్ళకల్ , కొండాపూర్ ఉంటారని ఆయన తెలిపారు. నామినేషన్లను వేసే అభ్యర్థులకు ఇబ్బందులు కలుగకుండా రైతు వేదికలోని మూడు ద్వారాల ద్వారా వచ్చి నామినేషన్లను వేయుటకు ఏర్పాట్లు చేశామని ఎంపీడీవో ఆకుల రవీందర్ సూచించారు.

## ఆటో డ్రైవర్ అదృశ్యం కేసునమోదు



చేగుంట నవంబర్ 27,సిరి న్యూస్): ఆటో నడపడానికి వెళ్లి వ్యక్తి కనిపించకుండాపోయిన ఘటన మాసాయిపేట మండల కేంద్రంలో చోటుచేసుకుంది. చేగుంట ఎస్ఐ చైతన్య కుమార్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం...మసాయిపెట్ పట్టణ కేంద్రానికి చెందిన యాదగిరి (40) అనే వ్యక్తి వృత్తిరీత్యా ఆటో డ్రైవర్. ఈనెల 24న ఆటో నడపడానికి ఇంటి నుంచి వెళ్లి తిరిగి రాలేదు. ఎక్కడ వెతికినా ఆచూకీ లభించకపోవడంతో బంధువులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు మిస్సింగ్ కేసు గా నమోదు చేశారు.



# కొత్త బ్యాంక్ అకౌంట్ తప్పనిసరి

- సర్పంచ్ వార్డు అభ్యర్థులకు తూప్రాన్ ఆర్డీవో సూచన

**తూప్రాన్ నవంబర్ 27 సిరి న్యూస్) :** తూప్రాన్ డివిజనల్ కార్యాలయంలో ఆర్డీఓ జయచంద్రారెడ్డి గురువారం రోజు మాట్లాడుతూ ఈ ఆదివారం నుంచే 4 మండలాల్లో నామినేషన్ల స్వీకరణ ప్రారంభం అవుతుంది తెలిపారు సర్పంచు మరియు వార్డు స్థానాలకు పోటీ చేయాలనుకునే అభ్యర్థులు ఎట్టి పరిస్థితుల్లో కొత్త బ్యాంక్ అకౌంట్ ను లేదా కొత్త పోస్ట్ ఆఫీస్ అకౌంట్ ను అభ్యర్థులు తమ నామినేషన్ పత్రంతో పాటు సమర్పించాలని తూప్రాన్ డివిజన్ పరిధిలోని తూప్రాన్ మనోహరాబాద్ చేగుంట నార్సింగి మండలాలలోని అన్ని గ్రామ పంచాయతీలకు మరియు వార్డు స్థానాలకు ఈ ఆదివారం నుంచే నామినేషన్లను ఆయా ఎంపిడిఓ ఆఫీసుల పరిధిలో స్వీకరిస్తారనితెలిపారు వెల్దుర్తి మరియు మాసాయిపేట మండలాలు మూడవ విడతలో ఉన్నందున ఈ ఆదివారం ఆ మండలాల్లో నామినేషన్ల స్వీకరణ ఉండదని ఆయన అన్నారు ఈరోజు ఆయన మొదటి విడత నామినేషన్లు జరుగుతున్న పాపన్నపేట హవేలీ ఘనపూర్ తదితర మండలాలలో నామినేషన్ల స్వీకరణ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు నామినేషన్ పత్రం వేసే ముందు ఈ క్రింది విషయాలను గమనించాలని ఆయన సూచించారు..

1) పోటీ చేసే అభ్యర్థి వయస్సు నోటిఫికేషన్ తేదీ నాటికి 21 సంవత్సరాలు నిండాలి
దానికి రుజువుగా
బర్త్ సర్టిఫికేట్ గాని లేదా
ఎస్ ఎస్ సి మెమో గాని లేదా ఇతర ఏదైనా రుజువు ను జత పర్చాలి

2) సంబధిత గ్రామ ఓటరు లిస్టులో ఓటరు గా నమోదై ఉండాలి వార్డుకు పోటీ చేసే అభ్యర్థి ఆ వార్డులో ఓటరుగా ఉండొచ్చు లేదా ఏదైనా వార్డులో ఓటరుగా ఉండవచ్చు కానీ ప్రతిపాదకుడు మాత్రం కచ్చితంగా ఆ వార్డులోనే ఓటరుగా ఉండాలి

3)ఎస్సీ. ఎస్టీ. బిసి వారైతే క్యాస్ట్ సర్టిఫికెట్ జత పరచాలి కొత్తగా తీసుకోవాల్సిన అవసరం లేదు గతం లో తీసుకున్నది అయినా సరిపోతుంది

4) సర్పంచ్ అభ్యర్థి రూ: 2000/ ఎస్సీ, ఎస్టీ, బీసీ అభ్యర్థులు రూ 1000/ డిపాజిట్ సొమ్ము కట్టాలి గూగుల్ పే ఫోన్ పే లాంటి యూపీఐ లను అనుమతించరు వార్డు సభ్యుల కోసం రూ 500/ ఎస్సీ ఎస్టీ బీసీ అభ్యర్థులు రూ 250/

5)నేర చరిత్ర,చర స్థిర ఆస్తులు విద్యార్హత లతో కూడిన స్వీయ ప్రకటన అఫిడవిట్ ను ఒక్క ఖాళీ లేకుండా పూర్తిగా పూరించి ఇద్దరు సాక్ష్యాల ముందు స్వయంగా సంతకం పెట్టి వారుకూడా సంతకం పెట్టించి ఇవ్వాలి వారి పేరు అడ్రస్ లు రాయాలి ఇట్టి పత్రం.నామినేషన్ తో పాటే ఉంటుంది

6) ఎలక్షన్ కు అయ్యే ఖర్చులు తెలుపుతానని ఇవ్వాలి ఇది కూడా నామినేషన్ ఫారం లోనే ఉంటుంది.

**నామినేషన్ పత్రం తో జత పరచవలసింది**

1) ఎలక్షన్ కమిషన్ వారి ఫామ్-3 రూపంలో నున్న నామినేషన్ పత్రం
2) అభ్యర్థి ఫోటోలు రెండు
3) స్వీయ ప్రకటన అఫిడవిట్ ఇద్దరు సాక్షుల సంతకం మరియు అభ్యర్థి సంతకం
4) డిపాజిట్ నగదు
6) గ్రామపంచాయతీలో ఎలాంటి బకాయిలు లేవు అని తెలిపే పత్రము
7)ఇటీవలే తీసిన కొత్త బ్యాంక్ ఖాతా బుక్ రిలాక్స్
8) ఆధార్ కార్డు
9) క్యాస్ట్ సర్టిఫికెట్ ఎస్సీ, ఎస్టీ, బీసీ స్థానాలకు)

తూప్రాన్ డివిజన్ పరిధిలో పోటీ చేసే అభ్యర్థులు పై విషయాలను గమనించి నామినేషన్ వేయదానికి ఆదివారం సోమవారం మరియు మంగళవారం సాయంత్రం 5 గంటల వరకు మాత్రమే అవకాశం ఉంటుంది కాబట్టి నామినేషన్ కు కావలసిన పత్రాలను ముందే సిద్ధం చేసుకోవాలని ఆర్ డి ఓ జయచంద్ర రెడ్డి తెలిపారు

# శ్రీగురు పీఠంలో ప్రత్యేక పూజలు




- మెదక్ జిల్లా గ్రంథాల సంస్థ చైర్మన్ చిలుముల సువాసిని రెడ్డి

**శివంపేట్ నవంబర్ 27 ( సిరి న్యూస్) :** శ్రీ గురుపీఠం గూడూర్ గ్రామం శివంపేట మండలం మెదక్ జిల్లా తెలంగాణ లోని శ్రీ దత్తాత్రేయ మహాస్వామి పంచాయతనం శ్రీ షిరిడి సాయి బాబా దేవాలయం లో ఉదయము 6 గంటల నుండి విశిష్టపూజలు జరిగాయి శ్రీ దత్తాత్రేయ మహా స్వామికి అభిషేకం అష్టోత్తర అర్చన ఆర్ఘికం సమర్పించారు . అదేవిధంగా శ్రీ శిరిడి సాయిబాబా దేవాలయంలో ఉదయం 6:30కు కాకడ హారతి తదానంతరం అభి షేకము అష్టోత్తర అర్చన తో భక్తులు ఆశీస్సులు పొందారు. మధ్యాహ్న హారతి లో అశేష భక్తులు పాల్గొని బాబా ఆశీస్సులు పొందారు. శ్రీ గురుపీఠం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ జిన్నారం పెద్దగుని శివకుమార్ గౌడ్ రమాదేవి దంపతుల ఆధ్వర్యంలో వచ్చిన భక్తులకు అన్నప్రసాద వితరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చిలుముల సువాసిని రెడ్డి,శివంపేట్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొడకంచి సుదర్శన్ గౌడ్, సత్యానారాయణ, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రెడ్డిపల్లి పంచాయతీలో రిజర్వేషన్లు లో న్యాయం జరగలేదు

- ఎంపీడీవోకు వినతిపత్రం

**అల్లాదుర్గం.. సిరి న్యూస్ (నవంబర్ 27) :** స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా మండల పరిధిలోని రెడ్డిపల్లి పంచాయతీ రిజర్వేషన్లు లో20 25 నోటిఫికేషన్లు లోఎ స్సీలకు అన్యాయం జరిగిందని గురువారం ఎంపీడీవో వేద ప్రకాష్ రెడ్డికి ఎస్సీ సంఘం నాయకులు వినతి పత్రం అందజేశారు. సందర్భంగా వారు మాట్లాడుతూ రెడ్డిపల్లి పంచాయతీ లో 1100 మంది జనాభా ఉండగా అందులో 400 మంది ఎస్సీ నిష్పత్తి జనాభా ఉందని ఎన్నికల్లో ఎస్సీ సామాజిక వర్గాన్ని ఒక వార్డు కేటాయించడం అన్యాయమన్నారు. జనాభా ప్రాతిపదికన ఎస్సీలకు 3 వార్డులు ఉండాలి కానీ ఒక వార్డ్ కేటాయించడం ఏమిటని ప్రశ్నించారు. ఎస్సీలకు జనాభా ప్రాతిపదికన మూడు వార్డుల కేటాయించేలా ప్రభుత్వానికి నివేదించాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ నాయకులు వేదాంత మౌర్య ,కర్రెల నరసింహులు, బి నారాయణ తదితరులు ఉన్నారు.



## మండలంలో మొదటిరోజు ఆరు నామినేషన్లు

**అల్లాదుర్గం, సిరి న్యూస్ ( నవంబర్ 27) :** స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా అల్లాదుర్గం మండలంలో గురువారం మొదటి రోజు ఆరు నామినేషన్లు దాఖలు అయినట్లు ఎంపీడీవో వేద ప్రకాష్ రెడ్డి తెలిపారు. ముప్పారం ఒకటి, చిల్వర్ ఒకటి, అప్పాజీపల్లి రెండు, అల్లాదుర్గం రెండు సర్పంచ్లకు నామినేషన్లు దాఖలు అయినట్లు తెలిపారు. వార్డు మెంబర్ల నామినేషన్ దాఖలు కాలేవన్నారు.

## చిలిపిచేడ్ పోలీసులు మద్యం పట్టివేత

**చిలిపిచేడ్ నవంబర్ 27( సిరి న్యూస్) :** చిలిపిచేడ్ మండల పరిధిలో అనాదికారికంగా మద్యం విక్రయం చేస్తున్న మూడు కిరాణా దుకాణాలపై విశ్వసనీయ సమాచారంతో ఎస్ఐ కే. నర్సింలు పోలీస్ సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించారు. గంగారం గ్రామంలో మంగలి శ్రీకాంత్ లో బీర్, ఐఎంఎల్ సహా మొత్తం 3.28 లీటర్లు మద్యం స్వాధీనం చేసుకున్నారు. ఫైజాబాద్ గ్రామంలో రామస్వామి, సుధాకర్ గౌడ్ షాపు నుండి 23.4 లీటర్ల స్వాధీనం చేసుకున్నారు. అదే గ్రామంలో రామస్వామి, అశోక్ గౌడ్ హోటల్లో 4.74 లీటర్ల మద్యం పట్టుబడింది. కేసు నమోదు చేసి తదుపరి విచారణ చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.

## డబ్బులు తరలిస్తే చర్యలు తప్పవు

- ఎస్ఐ నర్సింలు



**చిలిపిచేడ్ నవంబర్ 27 (సిరి న్యూస్) :** చిలిపిచేడ్ ఎన్నికల కోడ్ వలన డబ్బు తరలిస్తే చట్ట ప్రకారం చర్యలు తప్పవు ఎస్ఐ నర్సింలు ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన నేపథ్యంలో అక్రమంగా మద్యం, డబ్బు తరలిస్తే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని చిలిపిచేడ్ ఎస్ఐ నర్సింలు సూచించారు. మండల కేంద్రంలోని ప్రధాన రహదారి జోగిపేట్ టు నర్సాపూర్ చౌరస్తాలో వద్ద పోలీసులు సిబ్బంది వాహనాలు తనిఖీలు చేపట్టారు. 50 వేల కు మించి అధికంగా డబ్బు తరలిస్తే చట్టప్రకారం సీజ్ చేస్తామని, మద్యం తరలిస్తే కేసులు నమోదు చేస్తామని తెలిపారు. ఓటర్లను ప్రభావితం చేసేందుకు ఏదైనా వస్తువులు తరలించిన చర్యలు తీసుకుంటామన్నారు.




# న్యాయవాదుల రక్షణ చట్టం రావాలి

- బార్ కౌన్సిల్ ఎన్నికల్లో గెలిపించాలి
- రాపోలు భాస్కర్ విజ్ఞప్తి

**మెదక్ నవంబర్ 27(సిరిన్యూస్):** రాష్ట్రంలో పని చేస్తున్న 50 వేల మంది న్యాయవాదుల కోసం రక్షణ చట్టం అమలు చేయాలని సీనియర్ అడ్వకేట్, తెలంగాణ బార్ కౌన్సిల్ సభ్యునిగా పోటీలో ఉన్న రాపోలు భాస్కర్ డిమాండ్ చేశారు. గురువారం మెదక్ జిల్లా కోర్టులో న్యాయవాదులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ... రెండు సంవత్సరాలకు ఒకసారి జరగాల్సిన కౌన్సిల్ ఎన్నికలు గత ఏడున్నర సంవత్సరాలుగా జరగకపోవడం శోచనీయమన్నారు. 2026 జనవరి 31 లోగా ఎన్నికలు నిర్వహించాలని సుప్రీంకోర్టు ఆదేశాలతో గత్యంతరంలేక ఎన్నికలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. 25 మంది కౌన్సిల్ సభ్యులు, అందులోనుండి చైర్మన్ ఎన్నుకున్నట్లయితే న్యాయవాదుల సంక్షేమం, దోహదపడుతుందన్నారు. రాష్ట్రంలో పనిచేస్తున్న న్యాయవాదులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కరోనా సమయంలో అడ్వకేట్లకు 25 కోట్ల రూపాయల ఇప్పించడం జరిగిందన్నారు. రాష్ట్రంలోని జూనియర్ న్యాయవాదులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని, వారి సంక్షేమం, ఆర్థిక భద్రత కోసం నెలకు 5 నుండి 10 వేల వరకు స్టైఫండ్ ఇవ్వాలని, ఇందుకోసం ప్రయత్నం చేస్తా అన్నారు. జూనియర్ న్యాయవాదుల నైపుణ్యాభివృద్ధి కోసం, హైదరాబాద్ లో నా సొంత నిధులతో లీగల్ స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఏర్పాటు చేసి, నిరంతర శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తానన్నారు. ప్రతి రెండు నెలలకు ఒకసారి, కొత్త చట్టాలు, చట్ట సవరణలు, ముఖ్యమైన కోర్టు తీర్పులపై, ప్రముఖ న్యాయవాదులు న్యాయమూర్తులతో సెమినార్లు అన్ని జిల్లాల కోర్టు సముదాయాల్లో నిర్వహించుటకు కృషి చేస్తానన్నారు. న్యాయవాదుల సంక్షేమం, ఆరోగ్య భద్రత కోసం ఆరోగ్య బీమా పరిమితిని 2 లక్షల నుండి 5 లక్షలకు పెంచాలని డిమాండ్ చేశారు. ఇండ్లు లేదా స్థలాలు లేని ఆర్థికంగా వెనుకబడిన న్యాయవాదులకు ఇళ్లు, ఇల్లు స్థలాలు ప్రభుత్వం కేటాయించాలన్నారు. బార్ కౌన్సిల్ పరిపాలన పారదర్శకత కోసం ప్రతి 6 నెలలకు ఒకసారి ఆదాయ -వ్యయాలపై శ్వేతపత్రం విడుదల చేయడానికి కృషి చేస్తాను. 2019 నుండి నమోదు అయిన న్యాయవాదులందరికీ హెల్త్ కార్డులు, అడ్వకేట్ వెల్ఫేర్ ఫండ్ రాని న్యాయవాదులు కూడా స్టాండింగ్ నిబంధన లేకుండా తగిన ఫీజుతో లబ్ది పొందేలా కృషి చేస్తానన్నారు. 41ఏ లేదా బీఎన్ఎస్ఎస్ 35 యొక్క దుర్వినియోగం నియంత్రించేందుకు కృషి చేస్తానని భాస్కర్ పేర్కొన్నారు. నోటరీ నోటిఫికేషన్ విడుదల, నోటరీ అపాయింట్ మెంట్ కోసం కృషి చేస్తాని తెలిపారు. 60 సంవత్సరాలు దాటిన సీనియర్ అడ్వకేట్ కు పెన్షన్ లేదా రిటైర్మెంట్ బెనిఫిట్స్ అందించాలని, న్యాయవాదులందరికీ మరణానంతర లబ్ధిని 20 లక్షలకు పెంపుతోపాటు కాంగ్రెస్ పార్టీ 2019 ఎన్నికల మేనిఫెస్టోలో న్యాయవాదులకు ఇచ్చిన హామీలను త్వరితగతిన అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు రాములు, సీనియర్ న్యాయవాది కొప్పుల పోచయ్య, సుభాష్ గౌడ్, రవీందర్, జనార్ధన్ రెడ్డి , రాఘవులు, శ్రీనివాస్ గౌడ్ తదితరులున్నారు.



# రాష్ట్ర స్థాయి పోటీలకు రగ్బీ క్రీడాకారుల

# క్రీడాకారిణిల ఎంపికలు



**తూప్రాన్ నవంబర్ 27 సిరి న్యూస్) :** తూప్రాన్ పరిధిలో ఉన్న సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ లో గురువారం రోజు స్కూల్ గ్రౌండ్ లో జరిగిన ఉమ్మడి మెదక్ జిల్లా స్థాయి అండర్ 14 టచ్ రగ్బీ పోటీలకు ఉమ్మడి జిల్లా దాదాపు 200 మంది క్రీడాకారిణిలు క్రీడాకారులు పాల్గొన్నారు ఈ పోటీలలో మంచి ప్రతిభ చూపిన క్రీడాకారిణీలు క్రీడాకారులను రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేయడం జరుగుతుందని ఉమ్మడి మెదక్ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీలు నాగరాజు సౌందర్య శ్రీనివాసులు సంయుక్త ప్రకటన తెలిపారు బాలికల విభాగంలో ఎంపికైన క్రీడాకారిణిలు ఆశ్రిత స్ఫూర్తి నమ్మూన్ ప్రశాంతి మనస్విని వైష్ణవి నిషిత రాజేశ్వరి శాశ్విత నందిని శ్రీవల్లి ప్రణవ్య స్టాండ్ బైగా ప్రవస్థి హేమలత అలేఖ్య నందిని మైత్రి ధనుషా ఎంపికయ్యారు బాలుర విభాగంలో ఎంపికైన క్రీడాకారులు రిశాంక్ సాయి రిస్వత్ అభిషేక్ సాత్విక్ నవదీప్ గౌతమ్ రిషి నమృత్ రెడ్డి చరణ్ బద్రీనాథ్ చందు స్టాండ్ బై గా రిత్విక్ అజయ్ సాత్విక్ అభిషేక్ మహేష్ ఉన్నారు ఎంపికైన బాలికలకు మెదక్ రెసిడెన్షియల్ స్కూల్లో క్యాంపు ఏర్పాటు చేయడం జరుగుతుందనీ బాలురకు తూప్రాన్ బాలుర సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ లో కోచింగ్ క్యాంప్ నిర్వహించబడుతుంది అని వారు తెలిపారు క్యాంప్ తరువాత ఇందులో మంచి ప్రతిభ చూపిన 12 మంది బాలికలను 12 బాలురను రాష్ట్ర స్థాయి పోటీలకు పంపడం జరుగుతుందని వారు తెలిపారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ప్రిన్సిపల్ సుహాసిని జిల్లా రగ్బీ అసోసియేషన్ అధ్యక్షులుకరణం గణేష్ రవికుమార్ పాల్గొన్నారు ఈ టోర్నమెంట్ కు రిఫరీలుగా నవీన్ మహేష్ నరేష్ శ్రీనాథ్ వ్యవహరించారు ఈ కార్యక్రమంలో తూప్రాన్ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పీ డి రమేష్ నిజాంపేట్ పీ.డీ ప్రవీణ్,పీఈటీలు నిర్మల సరిత శిల్ప ,చంటి తదితరులు పాల్గొన్నారు.





# యూరియా కొరత లేకుండా చూడాలి



- విత్తనాలు ,ఎరువులు అధిక ధరలకు అమ్మితే కఠిన చర్యలు
- స్టాక్ బోర్డులు, లైసెన్స్ డిస్ప్లే చేయాలి
- యూరియా కి ప్రత్యామ్నాయంగా నానో యూరియా వడకం రైతులు పెంచాలి
- వరి కొయ్యలను కాల్చొద్దు కలియ దున్నండి
- జిల్లా వ్యవసాయ శాఖ అధికారి దేవ్ కుమార్

**కౌడిపల్లి నవంబర్ 27 ( సిరి న్యూస్)** :యాసంగి పంటలకు యూరియా కొరత లేకుండా చూడాలని ఈ యాసంగి సీజన్ కు విత్తనాలు ఎరువులు అందుబాటులో ఉంచాలని జిల్లా వ్యవసాయ అధికారి దేవ్ కుమార్ సూచించారు. మండల కేంద్రమైన కౌడిపల్లి రైతు వేదిక లో గురువారం నర్సాపూర్ , కౌడిపల్లి డివిజన్‌లో విత్తన, ఎరువులు పురుగుమందుల డీలర్లు కు సమావేశం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు.యాసంగిని సీజన్ ప్రారంభం అయింది కాబట్టి అందరు స్టాక్



బోర్డులు, లైసెన్స్ డిస్ప్లే చెయ్యాలి, రెజిస్టర్ , బిల్ బుక్స్ కరెక్ట్ గా మెయింటెయిన్ చెయ్యాలి, ప్రిన్సిపల్ సర్టిఫికేట్ 0 ఫారమ్‌లలో చేసుకోవాలి.యాసంగికి సరిపడ యూరియా అందుబాట్లో ఉంచాలని.యూరియా కి ప్రత్యామ్నాయంగా నానో యూరియా వడకం కూడా రైతులు పెంచాలి అన్నారు.ఎరువులు ఆదిక ధారలకు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటము అన్నారు.వరి కోయ్యలను కాల్చడం వల్ల భూమికి నష్టం జరుగుతుని అని సూచించారి.వరి కోయ్యాలను కాల్చడం వల్ల భూమిలో ఉన్న మిత్ర పురుగులు చనిపోతయి పైపొరలో ఉన్న సేంద్రీయం తగ్గిపోయి దిగుబడి తగ్గింది అన్నారు.కాల్చడం బదులుగా నిటీని పెట్టి 150కిలోల సింగిల్ సూపర్ ఫాస్ఫేట్ ఎకరం పొలం కి 15 రోజులు తరవాత దున్నడం వల్ల సేంద్రీయం కార్బన్ పెరుగుతుంది.ఎంతేకాకుండా 5 శాతం దిగుబడి పెరుగుతూంది



అన్నీ తెలిపారు. ఈ కార్యక్రమలో , ఏడీఏ టెక్నికల్ వినయ్ , ఏడీఏ నర్సాపూర్ సంధ్యారాణి, ఏడీఏ కౌడిపల్లి పుణ్యవతి, ఏవో టెక్నికల్ సిబ్బంది , నర్సాపూర్ , కౌడిపల్లి డివిజన్ మండల వ్యవసాయ అధికారులు, ఏ ఈ ఓ లు తదితరులు ఉన్నారు.



## గాంధీనగర్ పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన డీఈఓ



**మెదక్ ప్రతినిధి:నవంబర్ 27(సిరి న్యూస్)** : మెదక్ పట్టణంలోనీ గాంధీ నగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను మెదక్ జిల్లా విద్యా శాఖ అధికారి విజయ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. తరగతి గది బోధనా అభ్యసన ప్రక్రియను గమనించారు. పాఠశాలలో బోధన పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు.మిడ్ లైన్ పరీక్ష నిర్వహణను పరిశీలించి ఉపాధ్యాయులకు సూచనలను చేశారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి అక్కడే భోజనం చేసి బోజన నాణ్యత పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు.అనంతరం డిఈఓ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య, నాణ్యమైన భోజనాన్ని అందిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం పాఠశాల విద్య పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుని ఈ సంవత్సరం ప్రారంభంలోనే విద్యార్థులకు నోటు పుస్తకాలను కూడా అందించడం జరిగిందన్నారు.ప్రైవేట్ పాఠశాలల కంటే మెరుగైన బోధన జరుపుతున్నామని తెలిపారు. జిల్లాలో విద్యా ప్రమాణాలు పెంచడానికి ఉపాధ్యాయులు కృషి చేయాలని తెలిపారు. అనంతరం విద్యార్థులతో సమావేశం నిర్వహించి పలు సూచనలు అందించారు. సెల్ ఫోన్ వాడకం, టివి చూడటం తగ్గించి చదువు పైన దృష్టి సారించాలని సూచించారు. విద్య ఒకటే మన భవిష్యత్తును మార్చుతుందన్నారు ఉపాధ్యాయులతో సమావేశాన్ని నిర్వహించి వారికి పలు సూచనలు అందించారు.ఆమె వెంట హెచ్ఎం వెంకట్రామి రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## అక్రమ మద్యం అమ్ముతున్న ఇద్దరిపై కేసు నమోదు



**అల్లాదుర్గం, సిరి న్యూస్ (నవంబర్ 27)** : అల్లాదుర్గ్ మండలం గడిపెద్దాపూర్ గ్రామంలో పలు కిరాణా షాప్ లలో అక్రమ మద్యం అమ్ముతున్నారు అనే సమాచారం తో అల్లాదుర్గ్ ఎస్సై శంకర్ తన సిబ్బందితో గడీపేద్దాపూర్ లో గల కిరణ్ షాపులో సోదాలు నిర్వహించగా ఛిన్న రావు, శివ యొక్క కిరాణా షాప్ లో అక్రమ మద్యం అమ్ముతున్నందున్న, అట్టి మద్యం ను సీజ్ చేసి వారి పైన కేసు నమోదు చేసినట్లు ఎస్సై శంకర్ తెలిపారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన డీసీసీ అధ్యక్షుడు





**కౌడిపల్లి నవంబర్ 27 ( సిరి న్యూస్)** : కౌడిపల్లి గ్రామానికి చెందిన చంద్రం ప్రవీణ్ గౌడ్ 38 ఈనెల 25 న మృతి చెందాడు విషయం తెలుసుకున్న మెదక్ జిల్లా డీసీసీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ గురువారం ప్రవీణ్ కుటుంబాన్ని పరమర్శించారు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. చిన్నవయసులో ప్రవీణ్ మృతి చెందడం చాలా బాధాకరమన్నారు. ఆయన వెంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పట్లోరి శ్రీనివాసరావు, గౌడ జన పోరాట హక్కుల సమితి జిల్లా అధ్యక్షుడు, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు చంద్రం కృష్ణ గౌడ్, శ్రీ నూతన గౌడ సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు పటేల్ వెంకటేష్ గౌడ్, పెద్దలు పొన్నం మనోహర్ గౌడ్, పుడరీకం గౌడ్, సత్యనారాయణ గౌడ్, కృష్ణ గౌడ్ , కిషోర్ గౌడ్, దేవుల పల్లి రాములు ,నర్సింహారెడ్డి, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు..

## ఖజానా ఉద్యోగిని అసభ్య మాటలపై ఫిర్యాదు

- జిల్లా అధికారికి ఫిర్యాదు చేసిన ఉద్యోగులు

**తూప్రాన్ నవంబర్ 27 సిరి న్యూస్)** : తూప్రాన్ పట్టణంలోని డివిజన్ ఖజానా కార్యాలయంలో ఉద్యోగిని అసభ్య మాటలతో ఇబ్బందులకు గురవుతున్నట్లు డివిజన్ ఉద్యోగులు తెలిపారు గురువారం జిల్లా ఖజానా అధికారికి ఫిర్యాదు చేశారు తూప్రాన్ ఏటిఓ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ కవిత ఇబ్బందులు పెడుతున్నట్లు ఫిర్యాదులో తెలిపారు ఎన్ టి ఓ .ఏ టి ఓ. టి బి ఆర్ .బిల్లులపై సంతకాలు చేసినప్పటికీ బిల్లులు తీసుకోకుండా బిల్లులు తీసుకెళ్లిన అటెండర్ అసిస్టెంట్లు జూనియర్ సహాయకులను ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతూ మనోభావాలను దెబ్బతీస్తున్నట్లు తెలిపారు మహిళా డిడిఓ అధికారులను సైతం చీదరించుకుంటూ అసభ్యంగా మాట్లాడుతున్నట్లు తెలిపారు నెలకోకసారి చేయడానికి వీలుండే డిఏ ఏరియర్స్ ఏడాది నుంచి టోకెన్ చేయడం లేదని ఆరోపించారు అసభ్యకరంగా మాట్లాడుతున్న మహిళ ఉద్యోగిపై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు




- నేటి నుండి 44 వ తెలంగాణ అండర్ 14 ఖోఖో బాల బాలికల అంతర్ జిల్లాల ఛాంపియన్షిప్ పోటీలు
- ఎమ్మెల్యే జిఎంఆర్ ఆధ్వర్యంలో క్రీడల నిర్వహణ

### ఖోఖో క్రీడల సంబరానికి

# సిద్ధమైన పటాన్ చెరు

**పటాన్ చెరు, నవంబర్,27, (సిరి న్యూస్):** రాష్ట్ర స్థాయి క్రీడలకు పటాన్ చెరు పట్టణం మరోసారి వేదికగా నిలవనుంది. పటాన్ చెరు డివిజన్ పరిధి లోని మైత్రి గ్రౌండ్ వేదికగా శుక్రవారం (నేటి) నుండి 30 వ తేదీ వరకు మూడు రోజుల పాటు 44 వ తెలంగాణ అండర్ 14 ఖో ఖో బాల-బాలికల అంతర్ జిల్లాల ఛాంపియన్ షిప్-2025 పోటీలు జరగనున్నాయి. పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి సౌజన్యంతో ఖోఖో అసోసియేషన్ ఉమ్మడి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో క్రీడ పోటీలు జరగనున్నాయి. ఈ మేరకు గురువారం ఉదయం పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి మైత్రి మైదానంలో క్రీడల ఏర్పాట్లను స్వయంగా పరిశీలించారు. 33 జిల్లాల నుండి తరలి వచ్చే క్రీడాకారులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా వసతి సదు పాయంతో పాటు అల్పాహారం, భోజనం సదుపాయాలను సొంత నిధుల తో ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. పటాన్ చెరు నియోజక వర్గాన్ని క్రీడలకు కేంద్రంగా తీర్చి దిద్దుతున్నామని తెలిపారు. ఏడాది పొడుపున వివిధ క్రీడల్లో రాష్ట్ర, జాతీయ పోటీలకు పటాన్ చెరు నిర్వహించిన మైత్రి గ్రౌండ్ వేదికగా నిలుపుతున్నామని తెలిపారు. ఖో ఖో క్రీడకు మరింత ప్రాచుర్యం అందించేలా రాష్ట్రస్థాయి పోటీలు దోహద పడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖో ఖో అసోసియేషన్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు హరి కిషన్, కార్యదర్శి శ్రీకాంత్, పటాన్ చెరు సిఐ వినాయక రెడ్డి, మైత్రి క్రికెట్ క్లబ్ అధ్యక్షులు హనుమంత్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## నేడు ఎమ్మెల్యే ఆధ్వర్యంలో

# 20వ అయ్యప్ప స్వామి మహ పడిపూజ

**పటాన్ చెరు నవంబర్ 27, (సిరి న్యూస్) :** ఈనెల 28 వ తేదీ శుక్రవారం ఉదయం 10 గంటలకు పటాన్ చెరు డివిజన్ పరిధి లోని జిఎంఆర్ కన్వెన్షన్ సెంటర్లో అయ్యప్ప స్వామి 20 వ మహా పడి పూజ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. నియోజకవర్గ పరిధి లోని అయ్యప్ప స్వామి మాల దారులు, భక్తులు, ప్రజలు, భారీ సంఖ్యలో పూజా కార్యక్రమానికి హాజరై, స్వామి వారి కృపకు పాత్రులై, తీర్ధ ప్రసాదాలు స్వీకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అయ్యప్ప భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా పూర్తి స్థాయి ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా కేటాయించిన పార్కింగ్ స్థలాల్లో వాహనాలు పార్కింగ్ చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# రోడ్లపై ఆటోల పార్కింగ్

- అవస్థల్లో వాహనదారులు




**జహీరాబాద్. నవంబర్.27. (సిరి న్యూస్) :** పట్టణంలో రోడ్లపై ఎక్కడ పడితే అక్కడ ఆటోలు నిలిపడం వలన వాహనదారులు నానా అవస్థలు పడుతున్నారు ముఖ్యంగా ఆర్టిసి డిపో ముందు రోడ్డు భారత్ గ్యాస్ రోడ్డులో,వెంకటేశ్వర షాపింగ్ మాల్ ప్రక్క రోడ్డులో ఆటోలు రోడ్లపై ఇష్టారితిన ఆడ్డ దిడ్డంగా నిలుపుతున్నారు ఈ రోడ్లలో నిత్యం రద్దీ ఎక్కువగా ఉంటుంది కోర్టుకు వెళ్లాలన్న,రెవెన్యూ మరియు ఇతర కార్యాలయలకు వెళ్లే మార్గం ఇది అంతే కాకుండా ఈ ప్రాంతంలో ప్రయివేటు ఆసుపత్రిలు చాలా కలవు అత్యవసర పరిస్థితుల్లో అంబులెన్స్ వెళ్లాలన్న కూడా వెళ్లలేని పరిస్థితి నెలకొన్నది కావున ప్రజల అవస్థలను గుర్తించి అధికారులు వెంటనే స్పందించి ఈ రోడ్లపై ఇష్టం వచ్చిన విదంగా నిలుపుతున్న ఆటోలను నియంత్రించాలని ప్రజలు వాహనదారులు డిమాండ్ చేస్తున్నారు

# పటాన్ చెరులో మొత్తం 23 నామినేషన్లు



**పటాన్ చెరు, నవంబర్ 27, (సిరి న్యూస్) :** గ్రామ పంచాయతీ ఎన్నికల లో భాగంగా మొదటి రోజు బానూరు, క్యాసారం, నందిగామ గ్రామ పంచాయతీ ఎన్నికల సర్పంచ్ పదవి కి గాను మొత్తం 6 నామినేషన్లు దాఖలు చేశారని ఎన్నికల అధికారి ఎంపీడీవో యాదగిరి తెలిపారు. ఈ నామినేషన్ ప్రక్రియలో భానూరు సర్పంచ్ పదవీ కోసం 1 నామినేషన్ దాఖలు కాగా వార్డ్ మెంబర్ ల పదవి 4 గురు నామినేషన్ లు దాఖలు చేశారని చెప్పారు.అలాగే క్యాసారం సర్పంచ్ పదవి కోసం 1 దాఖలు చేశారని అన్నారు. క్యాసారం వార్డు నెంబర్ కోసం 3 గురు తమ నామినేషన్ లు దాఖలు చేశారని అన్నారు. నందిగామ గ్రామ పంచాయతీ సర్పంచ్ పదవి కోసం మొత్తం 4 గురు తమ తమ నామినేషన్లు దాఖలు చేశారని తెలిపారు. నందిగామ వార్డ్ మెంబర్ పదవుల కోసం మొత్తం 10 నామినేషన్ లు వచ్చాయన్నారు. ఈ రోజు మూడు గ్రామ పంచాయతీలకు సంబంధించిన మొత్తం నామినేషన్లు సర్పంచ్ కు 6 వార్డ్ మెంబర్లకు 17 నామినేషన్లు స్వీకరించి నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భానూర్ రిటర్నింగ్ అధికారిగా డాక్టర్ ఎన్ యోగి బాబు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారిగా వి ప్రకాష్, కేసారం, నందిగామ రిటర్నింగ్ అధికారిగా షరీఫ్ మియా, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారిగా జనార్దన్, సుధారాణి లు వ్యవహరించారనీ ఆయనే తెలిపారు.ఈ నామినేషన్ ప్రక్రియ ను మండల ప్రత్యేక అధికారి ఐనీష్, జిల్లా సహాయ ఎన్నికల అధికారి ఎంపీడీవో యాదగిరి, సహాయ జిల్లా ఎన్నికల అధికారి, ఎంఆర్ఓ రంగారావు ,ఎంపీ ఓ హరీష్ శంకర్ గౌడ్ లు పర్యవేక్షించారని అన్నారు. ఈ ఎన్నికలకు పటాన్ చెరు డిఎస్పి ప్రభాకర్ ఆధ్వర్యంలో బి డీ ఎల్ భానుర్ సి ఐ వినయ్ కృష్ణ తో పాటు సంభందిత సబ్ ఇన్స్పెక్టర్లు కూడా బందోబస్తు ఏర్పాట్లు పరివేక్షించారన్నారు.

## మృతుడి కుటుంబాన్ని

# పరామర్శించిన ఎమ్మెల్యేలు



**సదాశివపేట. నవంబర్ 27. (సిరి న్యూస్):** సదాశివపేట మండలంలోని నందికంది గ్రామంలో మన్మధ రెడ్డి తల్లి అనారోగ్యంతో మృతిచెందగా విషయం తెలుసుకున్న సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్, దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ గురువారం వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కుటుంబ సభ్యులతో మాట్లాడి మృతికి గల వివరాలు అడిగి లుసుకున్నారు. కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యేలు ధైర్యం చెప్పారు. ఈ సమయంలో ఎమ్మెల్యే లు రావడంపై కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. బిఆర్ఎస్ నాయకులు సుధాకర్, విద్యాసాగర్ రెడ్డి గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

Published by **Badhe Jayasree** on behalf of **Siri Media**. Published at Flat No. 104, Kapil Kausalya Apartment, Shilpa Cereny County Vencher, Near MBR Garden, Pothireddypally X Road, Sangareddy, Telangana State - 502201. Phone : **9697889922**. E-Mail : **siridailynews@gmail.com**.